## ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

దంతాలపల్లి, నవంబర్ 2: ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన గుగులోత్ రాజేందర్‌కు నెల్లికుదురు మండలం దుర్గభవానీతండా శివారు రామోజీతండాకు చెందిన సారమ్మతో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కొడుకు సాత్విక్, కూతురు సాత్విక ఉన్నారు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. భర్త వేధింపులు భరించలేక గుగులోత్ సారమ్మ (30)ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సారమ్మ తండ్రి బిచ్చా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ బాబు తెలిపారు.

## గుడుంబా స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 2: మండలంలోని చిల్కోడు గ్రామంలో గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు డోర్నకల్ పోలీసులు గురువారం తెలిపారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. చిల్కోడు గ్రామానికి చెందిన గుండాల రామక్క గుడుంబా తయారీ చేసి విక్రయిస్తూ పట్టుబడింది. ఆమె నుంచి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేడే నోటిఫికేషన్

- ఎన్నికల నామినేషన్లకు సర్వంసిద్ధం
- ఉదయం 11గంటల నుంచి ప్రారంభం
- 10 వరకు తుది గడువు, 13న పరిశీలన
- 15న వరకు ఉపసంహరణకు చాన్స్
- 30న పోలింగ్, వచ్చే నెల 3న లెక్కింపు



నామినేషన్లు వేయనున్న రిటర్నింగ్ అధికారి కార్యాలయం

మహబూబాబాద్, నవంబర్2 (నమస్తే తెలంగాణ) : 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. నోటిఫికేషన్ విడుదలతోపాటు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు తీసుకుంటారు. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ ఆర్డీవో అలివేలును రిటర్నింగ్ అధికారిగా ఇప్పటికే నియమించారు. డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిగా తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు నియమించగా, డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లను మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో స్వీకరించనున్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ నెల 3నుంచి 10 వరకు ప్రతి రోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారు. 13న అభ్యర్థులు వేసిన నామినేషన్లను పరిశీలిస్తారు. అసంపూర్తిగా నింపిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు తిరస్కరిస్తారు. అనంతరం బరిలో ఉండే అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. 14,15 తేదీల్లో నామినేషన్ల ఉపసంహరణ అవకాశం ఇచ్చారు. ఉపసంహరణ అనంతరం బరిలో ఉండే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. అనంతరం 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3న ఓట్లలెక్కింపు తర్వాత తుది ఫలితాలు అధికారులు వెల్లడించనున్నారు. కాగా, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఎన్నికల అధికారులు అప్రమత్తమయ్యారు. కాగా, జిల్లాలో 773 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్యం తదితర వసతులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతే కాకుండా ఓటర్ల కోసం టెంట్లు, కుర్చీలు కూడా వేయనున్నారు.

### అభ్యర్థులకు సూచనలు..

- ఒక అభ్యర్థి 4సెట్ల నామినేషన్లు రిటర్నింగ్ అధికారికి దాఖలు చేయొచ్చు.
- జనరల్ అభ్యర్థులకు డిపాజిట్ రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీల అభ్యర్థులకు రూ.5వేలు (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలి).
- గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీకి చెందిన రాజకీయ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్‌ను అదే నియోజకవర్గంలోని ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుంది. గుర్తింపు పొందని పార్టీ నుంచి, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే అభ్యర్థులను 10మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది.
- అభ్యర్థి నియోజకవర్గ ఓటరు కాకుం టే అతడు ఓటరుగా నమోదైన నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుంచి ఓటరు జాబితా సర్టిఫైడ్ ప్రతి నామినేషన్‌తో సమర్పించాలి.
- ఎన్నికల ఖర్చులకు సంబంధించి నామినేషన్ వేసే అభ్యర్థులు 24గంటల ముందు తన పేర కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించాలి. బ్యాంకు, బ్రాంచ్ పేరుతో పాటు ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వివరాలు ఇవ్వాలి. పాత బ్యాంకు ఖాతాలను అనుమతించరు.
- నామినేషన్ పత్రంలో అభ్యర్థి తనపై గల క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనాలి.
- రిటర్నింగ్ కార్యాలయంలోకి అభ్యర్థితో సహా ఐదుగురిని మాత్రమే అనుమతిస్తారు.
- నామినేషన్ వేసే సమయంలో రిటర్నింగ్ అధికారి ముందు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ అభ్యర్థి చేయాలి.

# వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దు

- అందుబాటులో ఉండి అండగా నిలుస్తా..
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్


బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్ 2 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, నిస్వార్థంగా సేవ చేస్తున్న తనకు అండగా నిలవాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో పలు మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతికి వచ్చే గంగిరెద్దుల మాదిరిగా ఎన్నికల కోసం వలస పక్షులైన నేతలు వస్తారని, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మోసపోతే గోస పడుతామని హెచ్చరించారు. తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్నత పదువుల్లో.. సాధారణ సమయంలో చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి మచ్చతండాల్లో ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండా, మారుమూల పల్లెకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. కాళేశ్వరం జలాలను చివరి ఆయకట్టుకు పారించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. ముందుచూపుతో ఆకేరు, పాలేరు, మున్నేరు వాగులపై నిర్మించిన చెక్‌డ్యాంలు సత్ఫలితాలను ఇస్తున్న పెర్కొన్నారు. పట్టణంలో రూ.36కోట్లతో వంద పడకల వైద్యశాల, నర్సింహులపేట, సీరోలు, కురవి మండలాల్లో పీహెచ్‌సీల నిర్మాణానికి రూ.కోటీ50లక్షల చొప్పున మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలతో ఆత్మీయ బంధాన్ని ఏర్పరుచుకుని పైరవీలకతీతంగా పని చేశానన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో సీఎం కేసీఆర్ లాంటి చరిష్మా కలిగిన నేత లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ రాజకీయ ఉనికి కోసం పాకులాడుతున్నాయన్నారు. రబీలో రైతుబంధు అందకుండా పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమర్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, 3 గంటల కరెంట్ చాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటిస్తూ రైతులపై తమ దొంగ వైఖరిని చాటుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన సీఎం కేసీఆర్ సర్కారు మరోసారి గెలిస్తే మరింత పారదర్శకంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, అయూబ్‌పాషా, వాంకుడోత్ వీరన్న పాల్గొన్నారు.

## దవాఖానలో బాలింత మృతి

నర్సంపేట, నవంబర్ 2 : నర్సంపేటలోని ప్రైవేట్ దవాఖానలో బాలింత మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పులిపాటి ఉమాస్రవంతి(25) డెలివరీ కోసం వందన దవాఖానలో రెండు రోజుల క్రితం చేరింది. వైద్యులు బుధవారం మధ్యాహ్నం ఆపరేషన్ చేశారు. ఆమెకు ఇద్దరు కవలలు జన్మించారు. బరువు తక్కువగా ఉండడంతో వారిని ఎంజీఎం దవాఖాన పిల్లల విభాగానికి రెఫర్ చేశారు. ఈ క్రమంలో గురువారం ఉమాస్రవంతి ఆరోగ్యం క్షీణించి మృతిచెందింది. వైద్యుడు రాజారాం నిర్లక్ష్యంతోనే తన భార్య మృతి చెందిందని భర్త నాగరాజు ఆరోపించారు. ఆపరేషన్ తర్వాత డాక్టర్ ఒక్కసారి కూడా వచ్చి చూడలేదన్నారు. కాగా, ఉమా స్రవంతి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నదని తెలిసి వెళ్లే సరికి అపస్మారక స్థితిలోకి వెళ్లిందని డాక్టర్ రాజారాం అన్నారు. నాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**



★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324

**CHANGE OF NAME**

I, KODAM SABITHA (New Name), previously called KODAM SABITAA (Old Name), and residing at H.No. 18-4-155/1, Kareemabad, Warangal District-506002, T.S, India and solemnly declare.

**CHANGE OF NAME**

★I, BHUKYA SAJITHA RANI (Old Name), W/o. DEVILAL NAIK BHUKYA, R/o. H.No. 30-2-1122/A, TNGO's Colony, Madikonda, 506142, T.S., have Changed My Name as BIRUDARAJ SAJITHA RANI, W/o. DEVILAL NAIK BHUKYA (New Name).
NTW-00

★I, BAKKI SREEDEVI, R/o. 2-2-83/14/1, Scholars High School, Rajaji Nagar, Hanam-konda, TS. Changed My Name as MYDAM SREEDEVI, W/o. Bakki Naveen Kumar.
NT-320766

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565